www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 13 | డిసెంబర్ | 2025 పేజీలు : 8

## మాజీ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటాం



- సేఫ్ నిధులతో సింగరేణి ప్రాంతాల అభివృద్ధి
- పేదలు, కార్మిక కుటుంబాల సొంతింటి కల నెరవేరుస్తాం
- ప్రజలకు అండగా ఉండేది కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులే
- మంచుపల్లి మండలంలో కూనంనేని విస్తృత పర్యటన

2లో..

# చిన్న పంచాయతీలు పెద్ద పోటీ

### -మొత్తం ఓట్లు 84, సర్పంచ్ బరిలో ముగ్గురు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లు చిన్న పంచాయతీలు అయితేనేం పోటీ మాత్రం గట్టిగానే ఉంది. ఆ గ్రామాల్లో మొత్తం ఓటర్లు వంద లోపే. కాని ఒక్కో చోట ముగ్గురు అభ్యర్థులు సర్పంచ్ బరిలో నిలిచారు. ఈ చిన్న పంచాయతీలో జరుగుతున్న ఆసక్తికర పోటీపై అందరి దృష్టి మళ్లింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో ఉన్న దొంగ తోగు, అడవి రామారం పంచాయతీలు రాష్ట్రంలోనే అతి చిన్న పంచాయతీలుగా ఉన్నాయి. అడవి రామారంలో 85 మంది ఓటర్లు ఉండగా ఇందులో 45 మంది పురుషులు. దొంగతోగులో 88 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 40 మంది. పూర్తి అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం లేదు. చుట్టూ పది కిలో మీటర్ల మేర ఏ గ్రామ పంచాయతీ లేకపోవడంతో వీటిని గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. ఈ రెండు గ్రామాల్లోనూ నాలుగు వార్డుల చొప్పున విభజించగా అడవి రామారంలో ఒక వార్డుకు 22 ఓట్లు, మిగిలిన మూడు వార్డుల్లో 21 ఓట్ల చొప్పున ఉన్నాయి. దొంగ తోగులో వార్డుకు 22 ఓట్ల చొప్పున ఉన్నాయి. అడవి రామారం గ్రామ పంచాయతీకి సర్పంచ్ అభ్యర్థులుగా పాయం కాంత (సిపిఐ), పాయం శ్రీదేవి (బిఆర్ఎస్), పాయం సూర్యకాంత (కాంగ్రెస్ ) నుంచి పోటీ పడుతున్నారు. సర్పంచ్ బరిలో నిలిచిన ముగ్గురు అభ్యర్థులే కాదు ఈ గ్రామంలో ఉన్న ఓటర్లందరూ సమీప బంధువులే కావడం విశేషం. ఇక దొంగతోగులో ఇద్దరు అభ్యర్థులు సర్పంచ్ స్థానం కోసం పోటీ పడుతున్నారు. సిపిఐ (ఎంఎల్)మాస్‌లైన్ నుంచి ఈసం నారాయణ, బిఆర్ఎస్ నుంచి బచ్చలి పాపారావు లు పోటీ చేస్తున్నారు. ఈ గ్రామ పంచాయతీలకు ఈ నెల 17న ఎన్నికలు జరగనున్నాయి.







## సిపిఐ కంచుకోటగా కూనంనేని ఇలాకా

-మూడున్నర దశాబ్దాలుగా వరుస విజయాలు
-విద్యానగర్ కాలనీ సిపిఐకి ఏకగ్రీవం





ఒకటి కాదు రెండు కాదు వరుసగా ఏడుసార్లు ఘన విజయం. ఇప్పుడు విడిపోయి ఏడు పంచాయతీలుగా ఏర్పడింది కాని ఒకప్పుడు 25వేల ఓటర్లు పైబడిన మేజర్ గ్రామ పంచాయతీ. 1987 నుంచి సిపిఐ వరుస విజయాలను సాధిస్తున్నది. ఎక్కడో మారుమూల ప్రాంతం కాదు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో అంతర్భగంగా ఉండే చుంచుపల్లి. ఇది సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని ఇలాకా ఇది. మేజర్ పంచాయతీగా ఉన్న చుంచుపల్లిని ఏడు గ్రామ పంచాయతీలుగా విభజించారు. అందులో విద్యానగర్ కాలనీ మేజర్ గ్రామ పంచాయతీగా ఉంది. ఈ పంచాయతీలో సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన శాంతిశ్రీని ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒక మేజర్ గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా అరుదు. అందులో వరుస విజయాలు సాధిస్తూ మరోసారి ఏకగ్రీవం కావడం సామాన్య విషయం కాదు.

2లో

-ప్రజాపక్షం/ఖమ్మం

## ఉప సర్పంచ్‌లుగా సిపిఐ అభ్యర్థుల ఎన్నిక











**ప్రజాపక్షం/ ఖమ్మం :**

మొదటి విడత ఎన్నికలు జరిగిన గ్రామ పంచాయతీల్లో పలు చోట్ల సిపిఐ అభ్యర్థులు ఉప సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామ ఉప సర్పంచ్‌గా సిపిఐ మండల కమిటీ సభ్యులు ఏలూరి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ కాంగ్రెస్‌తో కలిసి సిపిఐ పోటీ చేసింది. రమేష్ 10వ వార్డు నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించారు. చిన్నగోపతి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా తమ్మిశెట్టి విజయలక్ష్మి ఎన్నికయ్యారు. పెద్ద మునగాల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా సిపిఐకి చెందిన సుంకర రాధాకృష్ణ గెలుపొందారు. చింతకాని మండలం బస్వాపురం గ్రామ ఉప సర్పంచ్‌గా చంద్రకాని నర్సింహారావు ఎన్నికయ్యారు. గతంలో ఏకగ్రీవంగా ఎన్నికైన రాఘవాపురం పంచాయతీ ఉప సర్పంచ్‌గా అబ్బూరి మహేష్ ఎన్నికయ్యారు.

# సిపిఐ కంచుకోటగా కూనంనేని ఇలాకా



ప్రజాపక్షం/ ఖమ్మం : ఒకసారి పార్టీ గెలిస్తేనే ఏదో చేయలేదని అసంతృప్తి కలిగే రోజులివి. ఇక రెండోసారి మూడోసారి అంటే అంత తేలికైన విషయం కాదు. కాని మూడున్నర దశాబ్దాలుగా ఈ గ్రామ పంచాయతీపై ఎర్ర జెండా రెపరెప లాడుతుంది. ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఇక్కడ సిపిఐ జెండాదే గెలుపు. చుంచుపల్లి గ్రామ పంచాయతీ ఒకప్పుడు కొత్తగూడెం మండలంలో మేజర్ గ్రామ పంచాయతీగా ఉండేది. మండలాల ఏర్పాటు తర్వాత చుంచుపల్లి కేంద్రంగా మండలం ఏర్పాటైంది. చుంచుపల్లి పంచాయతీని సైతం చుంచుపల్లి తండా, విద్యానగర్ కాలనీ, నందా తండా, ఎన్‌కె నగర్, బాబు క్యాంపు, రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ పంచాయతీలుగా విడదీశారు. ఇందులో విద్యానగర్ కాలనీలోని కూనంనేని సాంబశివరావు నివాసం ఉంటారు. 1987లో కూనంనేని మండల అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత చుంచుపల్లి గ్రామ పంచాయతీని చుంచు పల్లి గెలుచుకుంది. అక్కడి నుంచి విజయపరంపర కొనసాగుతూనే ఉంది. ఒక దశలో అన్ని పార్టీలు ఏకమైన ఇక్కడ సిపిఐ పై విజయం సాధించలేకపోయాయి. ఇక్కడి ప్రజలు కమ్యూనిస్టు పార్టీ పట్ల అచంచల విశ్వాసాన్ని కలిగి ఉండటం అభినందనీయం. ఈ దఫా కూడా పైన పేర్కొన్న ఏడు పంచాయతీలలో వెంకటేశ్వర కాలనీ పంచాయతీలో కాంగ్రెస్‌కు మద్దతునిస్తుండగా మిగిలిన వాటిలో విద్యా నగర్ కాలనీ ఏకగ్రీవమైంది. మిగిలిన ఐదింటిలోనూ సిపిఐ అభ్యర్థులే గెలవనున్నారు. ఈ నెల 14న ఈ ప్రాంతంలో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. వరుస విజయాలతో సిపిఐ గెలుస్తుండటం చరిత్రలో మిగిలిపోతుందన్న ప్రచారం జరుగుతుంది. కూనంనేనికి ఈ పంచాయతీ పరిధిలో తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. సామూహిక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కూనంనేనికి గల వ్యక్తిగత పరిచయాలు ఈ ప్రాంతంలో సిపిఐకి ఉన్న మరుకైన, సేవాతత్పరత కలిగిన నాయకత్వం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా వ్యూహం, నిరంతర పరిచయాలు సిపిఐని ఒక బలమైన శక్తిగా తయారు చేశాయి. ఈనెల 14న జరిగే ఎన్నికల్లో సైతం మరో విజయాన్ని సిపిఐ అభ్యర్థులు అందుకోనుండటం గమనార్హం.

# మాజీ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటాం





ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : సింగరేణి కార్మిక వాడలు, ప్రభావిత ప్రాంతాల్లో నివశిస్తున్న మాజీ కార్మికులకు అండగా ఉంటామని, సంస్థ క్వార్టర్లలో సింగరేణి స్థలాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని నివశిస్తున్నమాజీ కార్మిక కుటుంబాలకు, కాంట్రాక్టు కార్మికులకు, సంస్థ పై పరోక్షంగా ఆధారపడ్డ కుటుంబాల ఇండ్ల, ఇండ్ల స్థలాలకు హక్కు కల్పించేందుకు కృషి చేస్తామని సిపిఐ రాష్ట్రకార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు తెలిపారు. పంచాయితీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కార్మిక ప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాలైన గౌతంపూర్, రుద్రంపూర్, ఫోర్ ఇంక్లైన్, ప్రశాంతినగర్, రామాంజనేయ కాలనీ, బాబుక్యాంపు, ఎన్‌కే నగర్, నందా తండా, చంచుపల్లి పంచాయితీల పరిధిలో కూనంనేని విస్తృతంగా పర్యటించారు. ఈ స ందర్భంగా బస్తీ, గ్రామ సెంటర్లలో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ మాజీ కార్మికులు, పేదలు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు నివశిస్తున్న పాత క్వార్టర్లు, సింగరేణి స్థలాల నుంచి వెళ్లగొట్టే సంగరేణి చర్యలకు స్వస్తి చెప్పి స్వేచ్ఛగా నివశించే వెసులుబాటు కల్పించాలని అన్నారు. సింగరేణి సేఫ్ నిధులతో ప్రభావిత గ్రామాల అభివృద్ధి, కార్మిక వాడల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి జరుగుతుందన్నారు. కార్మికులు, పేదలు, మాజీ కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని చెప్పారు. అనునిత్యం ప్రజలను వెన్నంటి ఉండి వారి కష్టాలు, సమస్యలపై స్పందించేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులే అని, ఈనెల 14న జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో డబ్బుల మూటలతో వచ్చే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, దుర్గరాశి వెంకటేశ్వర్లు,జి వీరస్వామి, వాసిరెడ్డి మురళీ, వట్టికొండ మల్లికార్జున రావు, పొలమూరి శ్రీనివాస్, యాంర్ర మహేష్, రాంచందర్ పాల్గొన్నారు.

## 14న టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభలు



ప్రజాపక్షం/ ఖమ్మం : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజెఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ ఈనెల 14న ఖమ్మంలో నిర్వహించనున్నట్లు అడహక్ కమిటీ కన్వీనర్ టివిస్ చక్రవర్తి నేడొక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మహాసభలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది వ్యక్తులు మామిడి సోమయ్యకు సంఘంతో సంబంధం లేదనడం అవివేకమన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని ఫెడరేషన్ పేరుతో అక్రమ వసూళ్లను సహించబోమని ఆయన హెచ్చరించారు. మహాసభలో జర్నలిస్టు సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు నానబాల రామకృష్ణ, ఎ. నగేష్, ఎ.శ్రీనివాస్, వందనపు సామ్రాట్, మధు తదితరులు ఉన్నారు.

## సెల్ టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : సెల్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ చేసిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని హరియ తండాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మహిళ భర్త మాలోత్ రంగ సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. పోలింగ్‌లో దొంగ ఓట్లతో గెలిచారని, చనిపోయిన వారి ఓట్లు కూడా వేశారని తన దగ్గర ఆధారాలు ఉన్నాయంటూ రంగ ఆరోపిస్తూ సెల్ టవర్ ఎక్కాడు తనకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆత్మహత్య చేసుకుంటానంటూ హల్‌చల్ చేశాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో సిఐ ఉస్మాన్ షరీఫ్, తహసీల్దార్ శ్వేత లు ఘటన ప్రాంతానికి చేరుకుని రంగను సెల్ టవర్ పై నుంచి దించేందుకు ప్రయత్నించారు. రంగతో ఫోన్‌లో మాట్లాడి న్యాయం చేస్తామని అధికారులు చెప్పడంతో రంగ ఎట్టకేలకు సెల్ టవర్ దిగాడు. దీనితో గ్రామస్తులంతా ఊపిరి పీల్చుకున్నారు.

## స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలకు జాతీయ పురస్కారాలు



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు మూడు జాతీయ పురస్కారాలు లభించాయి. హైదరాబాద్ ఐటెక్స్‌లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ శుక్రవారం నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్‌పో 2025 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఎక్సలెన్సీ, ట్రయిల్ బ్లేజర్ పురస్కారాలను అందుకున్నారు. అదేవిధంగా కృష్ణచైతన్యకు బెస్ట్ ఎడ్యుకేషనిస్ట్ పురస్కారం లభించాయి. ప్రముఖ బాలీవుడ్ నటుడు, వ్యక్తిత్వ వికాస నిపుణులు అశిష్ విద్యార్థి చేతుల మీదుగా అందుకున్నారు. 13 ఏళ్లుగా స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో విద్యార్థులకు ఆటపాటలతో విద్యాబోధనను అందించడంతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేస్తున్నందుకు ఈ పురస్కారాలు లభించాయని కృష్ణచైతన్య తెలిపారు. మూడు జాతీయ పురస్కారాలు రావడం పట్ల పలు విద్యా సంస్థల కరస్పాండెంట్లు, బాధ్యులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



ప్రజాపక్షం/ఇల్లందు: అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ భూక్యా వెంకటేష్ అన్నారు. శుక్రవారం తిలక్‌నగర్ గ్రామ పంచాయితీ నందు సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి ధనసరి స్రవంతి గెలుపునకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పంచాయితీ సర్పంచ్‌గా ధనసరి స్రవంతి తిలక్‌నగర్ పంచాయితీ నందు కోటి 30లక్షల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు వేయడం జరిగింది. వీధి దీపాలు, పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. మరో మారు గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొబ్బిశెట్టి సత్యనారాయ ణ, కాంగ్రెస్ నాయకులు ఈసం లక్ష్మణ్, ఎట్టి హరికృష్ణ, ధనసరి రాజు, పూనెం మధు, రాజశేఖర్, హరీష్, రమణ, లక్ష్మయ్య, వట్టం కన్నయ్య, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత దళ్‌సింగ్ రాజీనామా



ప్రజాపక్షం/ఇల్లందు: ఇల్లందు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్య దళ్‌సింగ్ నాయక్, ఆయన భార్య సూర్యాలబోడు, మాజీ సర్పంచ్ గంగాబాయి శుక్రవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం ్రకవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈమేరకు నిర్ణయం వెలువరిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ పార్టీలో 1987లో ప్రారంభమైన తన రాజకీయ జీవితం 2025లో ఆ పార్టీతో బంధం తెగిపోవడం తన గుండెలు పగిలే విషయమన్నారు. మండలానికి చెందిన గోనెల నారాయణ, మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి శిష్యుడిగా, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీలో ఎందరో పార్టీలు మారుతూ వచ్చినా మండలంలో తానొక్కడినే పార్టీ మారకుండా ఉండి కాంగ్రెస్ ఉనికి కోల్పోకుండా చూసినట్లు తెలిపారు. అటువంటి తనను పార్టీలో ఎన్నో అవమానాలకు గురిచేసినట్లు పేర్కొంటూ దళ్‌సింగ్ నాయక్ దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. దళ్‌సింగ్ నాయక్ నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ 1999 పార్టీ ఇల్లెందు నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు.

## గ్రామాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



ప్రజాపక్షం/ఇల్లందు: మండలంలోని విజయలక్ష్మీ నగర్ గ్రామ పంచాయితీ సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పూనెం కవితను గెలిపించాలని శుక్రవారం కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పంచాయితీ సర్పంచ్‌గా పూనెం కవిత పంచాయితీ అభివృద్ధికై కోటి 20లక్షల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు వేయడం జరిగిందని, మరో మారు పూనెం కవితను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. పంచాయితీ ప్రజలు ఆలోచించి పూనెం కవితను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పూనెం సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్, సిపిఐ నాయకులు జాఫర్, ఎట్టి హరికృష్ణ, సామ్రాట్, వల్ల శ్రీను, పూనెం మధు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థులను గెలిపించండి



ప్రజాపక్షం/కూసుమంచి: గ్రామ పంచాయితీ ఎన్నికలు రెండవ దఫా ఎన్నికల ప్రచార కార్యక్రమం చివరి రోజు శుక్రవారం సిపిఎం పార్టీ నాయకులు కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ముత్యాలగూడెంలో ముగింపు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, ముత్యాలగూడెంలోని ఉమ్మడి బిఆర్‌ఎస్, న్యూడెమోక్రసీ పార్టీలు బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి పేరెల్లి శ్రీనివాసరావు, విజయాన్ని కోరుతూ కార్యకర్తలకు ప్రజలకు తగిన సూచనలు సలహాలు ఇస్తూ గ్రామంలో ఎటువంటి ఘర్షణ వాతావరణము జరగకుండా ప్రశాంతమైన వాతావరణంతో లోకల్ బాడీ ఎన్నికల్లో పాల్గొని ముగించుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా కార్యకర్తలకు పోలింగ్ నిర్వహణ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ కూసుమంచి మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్‌తో పాటు, బిఆర్‌ఎస్, న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పంచాయితీ ఎన్నికలు



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం మండల వ్యాప్తంగా మొదటి విడత పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని మండల ఎన్నికల అధికారి ఎంపిడివో గద్దల రవీంద్రనాథ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వాపురం మండల వ్యాప్తంగా 32,860 ఓటర్లు ఉండగా 25,730 మంది ఓటర్లు వారి ఓటును నమోదు చేసుకున్నారని మొత్తంగా 78.30శాతం నమోదైనదని మండలంలో అత్యల్ప ఓటు నమోదు అశ్వాపురం గ్రామ పంచాయితీ అని, ఆ పంచాయితీలో 7985 ఓట్లకు గాను 4281 ఓట్లు పోల్ అయ్యాయని 53.60శాతం ఉందని అన్నారు. అత్యధికంగా గొందిగూడెం పంచాయితీ అని ఆ పంచాయితీలోని 1041 ఓటర్లు ఉండగా 974 మంది ఓటర్లు వారి ఓటును నమోదు చేసుకున్నారని పోలింగ్ శాతం 93.56గా ఉందన్నారు. ఈనెల 17 వరకు ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలో గెలిచిన అభ్యర్థులు ఎటువంటి హంగు ఆర్భాటాలు చేయకూడదని అన్నారు. పోలింగ్ బూత్‌లో ఎటువంటి సమస్యలు అవాంఛనీయ సంఘటన జరగకుండా సహకరించిన పోలీస్ వారికి, గ్రామ ప్రజలకు పోలింగ్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

# విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక




## -అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. వరదలు, పరిశ్రమల ప్రమాదాలు, ఇతర ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ మేనేజర్ జనరల్ సుధీర్ బాహల్ వీడియో సమావేశం ద్వారా శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. వరదలు వచ్చినప్పుడు, పరిశ్రమలలో ప్రమాదాలు జరిగినప్పుడు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించాల్సిన తీరుపై జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వరదలు, పరిశ్రమల ప్రమాదాలు , ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జిల్లాలో భారీ వరదల సమయంలో నీటి విడుదల కోసం పైన ఉన్న ప్రాంతాలు దిగువ ప్రాంతాలతో సమన్వయం చేసుకుంటూ ఉండాలన్నారు. విపత్తుల సమయంలో వెంటనే ఎన్‌డిఆర్ఎఫ్, ఆర్మీ, ఎస్‌డిఆర్ఎఫ్ వంటి ఏజెన్సీలకు సమాచారం వెళ్లేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమ ల శాఖ సహాయ సంచాలకులు నకుల్‌రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఊరేగింపులకు అనుమతి లేదు



## వైరా ఎస్సై పుప్పాల రామారావు

**ప్రజాపక్షం/వైరా:** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు వైరా మండలంలో ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రజలకు, రాజకీయ పక్షాలకు వైరా ఎస్సై పుప్పాల రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైరా పోలీస్‌స్టేషన్ నందు డీజె నిర్వాహకులతో ఎస్సై రామారావు మాట్లాడుతూ గ్రామపంచాయతీకి సంబంధించి ఈ నెల17వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ఊరేగింపులకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఎవరైనా ఉల్లంఘిస్తే అట్టి వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా సంబంధిత గెలుపొందిన అభ్యర్థిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని గెలుపొందిన అభ్యర్థులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వైరా మండలంలోని 16 మంది డిజె యజమానులను గతంలోనే వినాయక నిమజ్జనాల సందర్భంగా ఆరు నెలల పాటు సత్ప్రవర్తన కొరకు నిబంధనావళి ఉల్లంఘించకుండా లక్ష రూపాయల పూచికత్తుతో బైండోవర్ స్థానిక తహాశీల్దార్ ఎదుట చేపించామని, అట్టి బైండోవర్ ఫిబ్రవరి నెల వరకు అమలులో ఉంటుంది. కాబట్టి నిబంధనలు పాటించాలని డీజె యజమానులకు తెలిపారు. ఇతర మండలాల నుంచి ఎవరైనా డీజెలు తీసుకొని వస్తే అట్టి వహనాలు సీజ్ చేయడబడతాయని తెలిపారు. ఎన్నికల కోడ్ పూర్తయ్యేంత వరకు నిబంధనలు పాటించాలని కోరారు.

# అభివృద్ధికి పట్టం కట్టిన వెంకటాపురం ఓటర్లు



## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా : సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** వెంకటాపురం గ్రామ ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధిని ఆదరిస్తూ తనను అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గెలిపించారని గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని బొగ్గుల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీ కాంగ్రె స్ సర్పంచ్‌గా గెలుపొందిన బొగ్గుల గోవర్ధన్ రెడ్డి శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సహకారంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు. తాము మూడు దశాబ్ధాలుగాపైగా కాంగ్రెస్ వాదిగా రాజకీయాల్లో కొనసాగుతూ గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. గతంలో తన సతీమణి బొగ్గుల లక్ష్మి ఎంపిటిసిగా, సర్పంచ్‌గా ఉన్న పదవీకాలంలో ఎమ్మెల్యే భట్టివిక్రమార్క సహకారంతో మండలంలో ఎక్కడా లేనివిధం గా రాజుపాలెం ఎంపిటిసి పరిధిలోని గ్రామాలను, వెంకటాపురం గ్రామపంచాయతీని అభివృద్ధి చేశామన్నారు. ప్రస్తుతం మరల డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సహకారంతో గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించామని, ఇప్పటికే గ్రామంలో ఉన్న త పాఠశాల, లో వొల్టేజి సమస్యతో బాధలు పడుతున్న రైతుల, ప్రజల కష్టాలను భట్టివిక్రమార్క దృష్టికి తీసుకునిపోయి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్, సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాట్లు, బిటి రోడ్లు, సిమెంట్ రోడ్లు, శానిటేషన్, డ్రైనేజి సౌకర్యం, మంచినీటి సౌకర్యాలను ఎంతో విస్తృతంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామంలో తాము చేసిన అభివృద్ధిని చూసి మరల సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ శెట్టిపల్లికి సన్మానం



## సర్పంచ్, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం సిరిపురం గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన బిఆర్ఎస్ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీఇవాసరావును , అదే విధంగా వార్డు మెంబర్లను బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్ రావు, వనమా విశ్వేశ్వరారవు, బిఆర్ఎస్ నాయకులు సిరిపురం గ్రామం వెళ్లి వారిని కలిసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి శ్రీనివాసరావు విజయానికి సహకరించిన కూటమి సభ్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండలంలో తాటిపూడిలో బట్టా భద్రయ్యను, గొల్లపూడిలో బాణాల వెంకటేశ్వర్లు, పాలడుగు రాయల కిరణ్‌లను వారు కలిసి పోలింగ్ సరళి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్‌కు ధీటుగా నిలబడి ఎదుర్కొన్నందుకు వారు వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కట్టా కృష్ణార్జున్‌రావు మాట్లాడుతూ సిరిపురం గ్రామంలో 153 ఓట్లతో బిఆర్ఎస్ విజయం సాధించడం ఎంతో గొప్ప విషయం అని, ఈ గ్రామ ప్రజలు చైతన్యంగా ఆలోచించి ఎవరి ప్రోద్బలాలకు లొంగకుండా అభివృద్ధికి సహకరించే వ్యక్తికి పట్టం కట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, పరుచూరి రామారావు, మద్దెల రవి, భూమాత కృష్ణమూర్తి, నూకల వాసు, వజినేపల్లి చక్రవర్తి, దొంతెబోయిన వెంకటేశ్వరరావు, మోరంపూడి బాబు, వాసిరెడ్డి రవి, జాని, మట్టూరి కృష్ణారావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న

## సీనియర్ పాత్రికేయులు కాకరపర్తి శ్రీనివాసరావు







**ప్రజాపక్షం/ మధిర :** అన్ని దానాల్లో కల్లా అన్నదానం మిన్న అని ప్రముఖ ఆర్యవైశ్యులు, సీనియర్ పాత్రికేయులు, ప్రజాపక్షం ఆర్‌సి ఇన్‌చార్జి కాకరపర్తి శ్రీనివాసరావు అన్నారు. మధిరలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్నదాన ప్రసాద వితరణ ఏర్పాటులో భాగంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాకరపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ప్రతిఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలను దేవాలయం నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాతలు చేడే సతీష్, ఈశ్వరి, కొల్లా నాగేశ్వరరావు, స్వరాజ్యలక్ష్మి , కృష్ణప్రసాద్, స్వాతి, సముద్రాల ఉపేంద్ర, లక్ష్మి శైలాజ, పల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు, కపిలవాయి జగన్మోహన్‌రావు, దాచేపల్లి రాము, కాజా చక్రధరరావు, చెడే రామకోటేశ్వరరావు, భవిరిశెట్టి సాంబశివరావు, వేముల నవీన్‌కుమార్, డోకుపర్తి జగన్మోహిని, కొల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లూరులో రేణుకాచౌదరి వర్గం ఘన విజయం



**ప్రజాపక్షం/ మధిర:** మధిర మండల పరిధిలో గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మధిర మండలం ఇల్లూరు గ్రామంలో కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ముఖ్య అనచరుడు జవ్వాజి ఆనందరావు సోదరి చేకూరి ఆదిలక్ష్మి ఘన విజయం సాధించారు. నామినేషన్ వేసిన మొదటి నుండి ఇల్లూరు గ్రామంలో ఉత్కంఠ భరితంగా ప్రచారం కొనసాగింది. టిఆర్ఎస్ అభ్యర్థి ధామ విజయలక్ష్మి కాంగ్రెస్ అభ్యర్థి కోట మరియమ్మపై 82ఓట్లు అధిక్యంతో విజయం సొంతం చేసుకున్నారు. ఈ విజయంతో గ్రామంలో రేణుకసోదరి ప్లెక్సీలతో ఇల్లూరు గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి బాణసంచాలు పేల్చి పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోనే రేణుకవర్గం ఒక గ్రామ పంచాయతీపై కైవసం చేసుకోవడం ఈ ప్రాంతంలో ఆసక్తిని రేపుతుంది. మొదటి నుండి జవ్వాజి ఆనందరావు తన సోదరి విజయం కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. గ్రామం అభివృద్ధి లక్ష్యంగా ప్రజలతో మమేకమై ఓటర్లతో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి మరింతగా తీసుకుని వెళ్లి తన సోదరి ఆదిలక్ష్మి విజయానికి బాటలు వేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో రేణుకవర్గంగా ఇల్లూరు గ్రామం గెలుపొందటం గమనార్హం.

# రాయబారపు పుల్లారావుకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మండలం మాటూరు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన న్యాయవాది, రిటైర్డ్ ఎగ్జిక్యూటీవ్ రాయబారపు పుల్లారావును బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక కోర్టు నందు జరిగిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సమక్షంలో శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రాయబారపు పుల్లారావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగిగా న్యాయవాదిగా కొనసాగుతూ మాటూరు గ్రామ సర్పంచ్‌గా తను గెలిచినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ తనను ఘనంగా సన్మానించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు, సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/ మధిర :** జాతీయస్థాయిలో జవహర్ నవోదయ విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం మధిర టివిఎం ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మధిర మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం మధిర టివిఎం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నవోదయ పరీక్షకు ఇంగ్లీష్ మీడియం నుండి 138మంది, తెలుగు మీడియం నుండి 30మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షకు హాజరై విద్యార్థులు హాల్ టికెట్‌లో టివిఎం ఉన్నత పాఠశాల బదులు టివిఎం గర్ల్స్ ఉన్నత పాఠశాలగా నమోదు అయిందని, అందువల విద్యార్థులందరూ మెయిన్ రోడ్డులోని టివిఎం ఉన్నత పాఠశాల ఒకటే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 11.30గంటల తర్వాత పరీక్షా కేంద్రాలకు అనుమతించరని , గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షలకు సెంట్రల్ లెవల్ అబ్జర్వర్‌గా నవోదయ విద్యాలయ సమితికి చెందిన టి.జ్యోతిర్మయి, బ్లాక్ లెవల్ అబ్జర్వర్‌గా ఎంఇఓ, సెంటర్ సూపరిండెంట్‌గా పెన్నత్స భీమరాజు వ్యవహరించనున్నారు.

## కాంగ్రెస్ అసమ్మతి వర్గంతో బిఆర్ఎస్‌కు లాభం చేకూరేనా..!

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ బహిష్కృత వర్గంతో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు తలనొప్పిగా మారింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా ఇదే కాంగ్రెస్ పార్టీ చెందిన వారు రెబల్ అభ్యర్థులను నామినేషన్ వేయించి నామినేషన్ ఉపసంహరించుకోకపోవడంతో బీరోలు, కాకరవాయి గ్రామాల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాకరవాయి గ్రామంలో కట్కూరి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సూచించిన వ్యక్తి నామినేషన్ వేయడంతో అదే గ్రామంలో సర్పంచ్ పదవిని ఆశించిన గూడూరరు ఉపేందర్ రెబల్ అభ్యర్థిగా బరిలోఉన్నారు. బీరోలు గ్రామంలో కాంగ్రెస్ అధిష్టానం గుమ్మడి దేవభిక్షం పేరును సూచించి నామినేషన్ దాఖలు చేశారు. అయినా బీరోలు గ్రామంలో కొందరు కాంగ్రెస్ వర్గీయులు బత్తిని సీతారాములను బరిలో ఉంచారు. కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులకు సహకరించకుండా రెబల్ అభ్యర్థులు బరిలో నిలవడం క్రమశిక్షణ చర్య కింద కాకరవాయి బీరోలు గ్రామంలో అసమ్మతి వర్గాన్ని సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. దీంతో అసమ్మతివర్గీయులు బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులతో పోటీ పడటంతో బిఆర్ఎస్ అభ్యర్థులకు లాభం చేకూరేలా ఉంది. కాకరవాయి బిఆర్ఎస్ అభ్యర్థి అన్నం లింగారెడ్డి బీరోలు బిఆర్ఎస్ అభ్యర్థి లింగమల్ల వీరయ్య(ఇసాక్) అభ్యర్థులకు లాభం చేకూరేలా ఉంది. కాంగ్రెస్ పెద్దలు అసమ్మతి వర్గాన్ని బుజ్జగిస్తే తప్పా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు అంత సులువు కాదని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

## సిరిపురంలో శెట్టిపల్లి గెలుపు.. మరో రాజకీయ మలుపు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం సిరిపురం గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కూటమి అభ్యర్థి శెట్టిపల్లి శ్రీనివాసరావు 153 ఓట్లతో విజయం సాధించాడు. మండలంలో ఒకే ఒక్క బిఆర్ఎస్ సర్పంచ్‌గా శెట్టిపల్లి శ్రీనివాసరావు నిలిచాడు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాల్లో రోజురోజుకు శ్రీనివాసరావు ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్చందంగా మద్దతు పలికారు. సర్పంచ్ ఓట్లు పెద్ద ఎత్తున శెట్టిపల్లి శ్రీనివాసరావుకు వేశారు. శెట్టిపల్లి 153 ఓట్లతో విజయం సాధించిన విషయం తెలియగానే గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు వారి వారి నివాసాల నందు సంబరాలు జరుపుకొని సంతోషాన్ని తెలుపుకున్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున రోడ్లపైకి రాకుండా ఎవరి ఇళ్ల వద్ద వాలేల ఇరుగుపొరుగు వారితో సంతోషాన్ని పంచుకొని ఆనందాన్ని తెలిపారు. శ్రీనివాసరావుకు పెద్ద ఎత్తున ఫోన్‌లు చేసి శుభాకాంక్షలు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. యువత పెద్ద ఎత్తున శీనన్న వెంటే నడిచింది. గ్రామంలో రాజకీయంలో కచ్చితంగా అందరితో ఆప్యాయుతగా ఉండే శెట్టిపల్లి శ్రీనివాసరావుకు స్వచ్ఛందంగా మద్దతు పలికి కూటమి సభ్యులు అండగా నిలిచారు. గ్రామంలో సరికొత్త రాజకీయానికి నాంది పలికారు.

## శ్రీ వకుళమాత స్టేడియంలో శ్రీ పుష్పయాగం

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ వకుళమాత స్టేడియంలో 15వ తేదీ సోమవారం శ్రీ పుష్పయాగం సహిత శ్రీ వెంకటేశ్వర వ్రత కల్ప ఉత్సవం నిర్వహిస్తున్న ఈఓ జగన్మోహన్‌రావు తెలిపారు. 15వ తేదీ సోమవారం ఏకాదశి రోజున శ్రీ పద్మావతి అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి వివిధ రకాలైన పుష్పములతో పుష్పయాగం ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, వేదపండితుల ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. 15వ తేదీ వెంకటేశ్వర వ్రత కల్పము సాయంత్రం 4గంటలకు శ్రీ వకుళమాత స్టేడియం నందు నిర్వహించనున్నట్లు , 14వ తేదీ 5గంటలలోపు దేవస్థానం ప్రధాన కౌంటర్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని ఈఓ తెలిపారు. పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే వ్రతమునకు అనుమతి ఇస్తారని తెలిపారు.

## మాజీ సర్పంచ్ రేసు వీరస్వామి మృతి



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ రేసు వీరస్వామి(75) మృతి పార్టీకి తీరని లోటని సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. ఈసందర్బంగా శుక్రవారం ఆయన మృత దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారికుటుంబ సభ్యులకుప్రగాడ సానుభూతి తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వీరస్వామి కొత్త పల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా ఆయన చేసిన అభివృద్ధి ఎంతో ఉందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికోసం త్రాగు,సాగు నీరు, విద్యుత్ రోడ్లు కొరకు ప్రజల తరుపున ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. పార్టీలో చురుగ్గా పని చేసిన వ్యక్తి కల్లు ముందు లేక పోయిన ఆయన ఈ ప్రాంత ప్రజలకొరకు చేసిని అభివృద్ధి ఎప్పటికి గుర్తుంటుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు ఎజె రమేష్,మండల కార్యదర్శి కారం పుల్లయ్య,నాయకులు బ్రాహ్మచారి,వేపాకుల శ్రీనివాస రావు,గడ్డం స్వామి,మర్మం చంద్రయ్య,సరియం కోటేశ్వర రావు,సర్పంచ్ సరియం రాజమ్మ,కొమరం దామోదరరావు,తోడెం తిరుపతిరావు,అపక రామకృష్ణ,అపక రంగయ్య,సోందిఅర్జున్,ఉబ్బా భద్రయ్య,కోనబోయిన రామారావు, సరియం ప్రసాద్, రేసు చిన్న వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి ఆశయసాధనలో తనయుడు

-గడల సీతారామయ్య రాజకీయ వారసుడిగా భాస్కర్‌రావు
-కమ్యూనిస్టుల్లో అరుదైన వారసత్వ రాజకీయాన్ని అందిపుచ్చుకున్న కొడుకు
-సీపీఐ పార్టీ తరపున వందెకరాలకుపైనే పేదలకు పంచిపెట్టిన ఘన చరిత్ర
-తనికెళ్ల గ్రామంలో భాస్కర్‌రావు సతీమణిని సర్పంచిగా ఆశీర్వదించిన ప్రజలు





**ప్రజాపక్షం/కొణిజర్ల :** రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకోవడం, దాన్నికొనసాగించడం అంత అషామాషీ కానేకాదు. అందునా కమ్యూనిస్టు పార్టీల్లో ఇంకా అరుదు. కాకలు తీరిన కమ్యూనిస్టు యోధులు సైతం వారి వారసుల మీద పార్టీ నీడ పడకుండా ఇతరత్రా వ్యాపారాల్లో స్థిరపరుస్తున్న రోజులివి. అలాంటిది తండ్రి రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని ఆ పేరును చిరస్థాయిగా నిలబెడుతున్న అసలు సిసలైన కమ్యూనిస్టు నాయకుడు భాస్కర్‌రావు. ఎవరా భాస్కర్‌రావు అనేగా సందేహం. కమ్యూనిస్టుగా పేరుగాంచిన కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామ సీపీఐ పార్టీ యోధుడు గడల సీతారామయ్య కుమారుడే భాస్కర్‌రావు. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో భాస్కర్‌రావు సతీమణి కళావతినే ఆ గ్రామ ప్రజలు సర్పంచిగా ఎన్నుకున్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకార్లను గడగడలాడించిన కమ్యూనిస్టు యోధుడు గడల సీతారామయ్య. ఈ పేరు చెప్పగానే తనికెళ్ల గ్రామం పులకరించిపోతుంది. ఈ ఊరి ప్రజల చేతి వెంట్రుకలు నిక్కపొడుస్తాయి. నాడు సీపీఐ పార్టీలో కీలకంగా పని చేస్తూ తుళ్లూరి సీతారామయ్య, తులశమ్మ దళంలో తురుపు ముక్కగా మెలుగుతూ అజ్ఞాతవాసంలో పని చేసిన యోధుడు ఈయన. తుపాకీ చేతబట్టి రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవనెత్తి వారి గుండెల్లో నిద్రపోయాడు సీతారామయ్య. ఖమ్మం నుంచి మణుగూరు వరకు పార్టీని విస్తరించి గ్రామ శాఖలు ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపారు. పార్టీ తాలూకా కార్యదర్శిగా పని చేసూ సీపీఐ పార్టీని నలుదిక్కులా విస్తరింపజేయడంలో కీలక భూమిక పోషించారు. ఆ రోజుల్లోనే నిరుపేదల అభ్యున్నతికి పాటు పడటంలో కమ్యూనిస్టు పార్టీ ఎంతో కీలకంగా వ్యవహరించేది. ఈ క్రమంలో బడుగు, బలహీనులకు ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములను పంపిణీ చేసే కార్యక్రమం సీతారామయ్య హయాం నుంచే మొదలు కావడం విశేషం. సీపీఐ ఆధ్వర్యంలో అలా మొదలైన భూ పంపిణీ ఉద్యమ పంథాలో సాగుతూ వందెకరాలకు పైనే నిరుపేదల ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేయడం గొప్ప పరిణామంగా నేటికీ చెప్పుకుంటారు.

**తండ్రికి తగిన తనయుడిగా..**

మంచైనా, చెడైనా కొడుకు వేసే ప్రతి అడుగు తండ్రి పేరును ప్రభావితం చేయడం సహజంగా జరుగుతుంది. అలాంటిది ఎంతో గొప్ప కీర్తి కలిగిన తండ్రి పేరును నిలబెట్టడం, చెడు ప్రభావం లేకుండా కాపాడటం సాధారణ విషయం కాదు. సీతారామయ్య తనయుడు మాత్రం తండ్రి కీర్తిని మరింతగా ఇనుమడింపజేస్తూ ముందుకు సాగుతుండటం విశేషంగా చెప్పుకోవచ్చు. వృత్తి రీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ సీపీఐ పార్టీలో పార్టీ విస్తరణకు సహకరించే వారు భాస్కర్‌రావు. తండ్రి హయాంలో మొదలైన ప్రజా ఉద్ధరణ కార్యక్రమాలను సొంత డబ్బులతో కొనసాగిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రజలకు కష్టం కలిగిన ప్రతిసారీ వారి కన్నీళ్లు తుడుస్తూ వారి తలలో నాలుకలా మెదిలారు. కరోనా కష్ట కాలంలో తనికెళ్ల గ్రామ ప్రజలకు ఆర్థిక సాయం చేస్తూ చేయూతనిచ్చారు. అలాగే ఒక ఉపాధ్యాయుడిగా కరోనా మహమ్మారిని ఎలా ఎదుర్కోవాలో ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యం కలిగించే ప్రయత్నం చేశారు. ప్రతి ఏటా పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం అందించేవారు. అలాగే సామాజిక విషయాల్లో అవగాహన పెంపొందించుకునేందుకు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తూ బహుమతులు అందించేవారు. మంచి ప్రతిభ కలిగి ఉన్నత చదువులకు వెళ్లలేని విద్యార్థులకు ఆర్థిక సాయం చేశారు. గ్రామంలో పలు దీర్ఘ కాలిక వ్యాధులతో ఇబ్బంది పడే వారికి ఉచిత వైద్య సేవలు అందించేందుకు తన స్నేహితులైన వైద్యుల సౌజన్యంతో కృషి చేశారు. గ్రామంలో నిరుపేదలు చనిపోతే వారి దశదిన కర్మలకు వస్తురూపంలో సాయం అందించేవారు. గ్రామంలో మేడే రోజు నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందించేవారు. గ్రామంలో బతుకమ్మ ఆడిన మహిళలందరికీ చీరెల పంపిణీ చేసేవారు. కోలాటం నేర్చుకున్న మహిళలకు ఏకరూప దుస్తులు అందించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతికి సీపీఐ కార్యాలయం ఎదుటతో పాటు పలు వార్డుల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రతినిత్యం పనులకు వెళ్లే వెయ్యి మంది రోజు కూలీలకు వారి సౌకర్యార్థం టిఫిన్ బాక్సులు అందజేశారు. మన సంస్కృతిని ప్రతిబింపజేసేలా పలు పండుగల వేళ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. యువతీ, యువకులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించేవారు. కనుమరుగవుతున్న మానవ సంబంధాలను ప్రతిబింబించేలా తెరకెక్కిన బలగం సినిమాను ఊరి ప్రజలందరికీ తెరపై ప్రత్యేకంగా ప్రదర్శింపజేసి ఔరా అనిపించారు. ఎవరికైనా అంతిమ యాత్రే ప్రధానం. అలాంటిది గ్రామంలో శ్మశాన వాటిక లేకపోతే సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక శ్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడం విశేషం. పార్టీకి చెందిన వారైనా, పార్టీని వ్యతిరేకించిన వారైనా చివరి మజిలీ తర్వాత అంతిమంగా చేరుకోవాల్సిన చోటు పార్టీ పేరిట రిజిస్టర్ అయి ఉండటం విశేషం.



**సీతారామయ్య కొడుకుకి ప్రజల ఆశీర్వాదం..**

గ్రామ సర్పంచిగా పని చేసి కనీవినీ ఎరుగని సేవలందించిన గడల సీతారామయ్య వారసత్వాన్ని తనికెళ్ల గ్రామ ప్రజలు ఎట్టకేలకు ఆశీర్వదించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాస్కర్‌రావు సతీమణి గడల కళావతి పోటీ చేసి అఖండ మెజారిటీ పొందారు. దీంతో తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్న ముద్దు బిడ్డగా భాస్కర్‌రావు రికార్డుకెక్కారు. పదవులతో సంబంధం లేకుండా తండ్రి బాటలో నడుస్తూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఇప్పటి వరకూ ఆయన ప్రజలకు సేవ చేస్తూ వచ్చారు. తన, పర బేధం లేకుండా పార్టీలకు అతీతంగా ఆయన కనబరిచిన సేవాభావం ఈ రోజున ఆయనకు పట్టం కట్టేలా చేసింది. తనికెళ్ల గ్రామ ప్రజల ఆశీర్వాదబలంతో గడల కళావతి సర్పంచిగా గెలుపొందడంతో ఆ గ్రామ ప్రజలు సంబరాలు చేసుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటాం

-మాజీ జెడ్‌పిటిసి కొనగండ్ల



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ప్రజా సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంటుందని మాజీ జెడ్‌పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి అన్నారు. చంద్రుగొండలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ టిడిపి సిపిఎం పార్టీ బలపరిచిన సోలం రజనీకుమార్ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు దారా బాబు, నరుకుళ్ళ సత్యనారాయణ, సూరా వెంకటేశ్వర్లు, సంకా కృపాకర్, నరుకుల్ల వాసు, చాపలమడుగు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో దోస్తీకి గుడ్ బై..!

కొత్తూరులో సిపిఐ ఒంటరి పోరు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల పరిధిలోని కొత్తూరు గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్, బిఆర్ఎస్, టీడీపీ దోస్తీకి సిపిఐ గుడ్ బై చెప్పింది. కాంగ్రెస్, కామ్రేడ్స్ మధ్య పొత్తు ఒక కొలిక్కి రాకపోవడంతో జూలూరుపాడు మండలపరిధిలోని కొత్తూరు గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికలకు సీపీఐ ఒంటరి పోరుకు రెడీ అయింది. గెలిచినా, ఓడినా ప్రజాక్షేత్రంలో పోటీ చేయాలని సీపీఐ నిర్ణయానికి వచ్చింది. కొత్తూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీలను సిపిఐ ఢీ కొట్టనుంది. కమ్యూనిస్టులతో పొత్తు ఉంటే గెలుపు నల్లేరుపై నడక లాంటిదే అని భావిస్తున్న కాంగ్రెస్‌కు, టీడీపీ, బిఆర్ఎస్ నాయకులకు సిపిఐ ఒంటరి పోరు మింగుడు పడటం లేదు. అధికార, ప్రతిపక్ష నాయకులతో పొత్తు లేకపోవడంతో కొత్తూరు గ్రామ పంచాయతీలో సిపిఐ పార్టీ అభ్యర్థి హక్కుల రాములు, సర్పంచ్‌గా, 8 వార్డు సభ్యులను సిపిఐ పార్టీ నుండి బరిలో నిలిచి ప్రచారం మొదలెట్టినారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం కొత్తూరు, చిన్న హరిజనవాడ, పెద్ద హరిజనవాడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి నాయకులు ఓటర్లను సరుకులుగా భావిస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులు ముందుంటారని, కొత్తూరు సిపిఐ అభ్యర్థి కామ్రేడ్ హక్కుల రాములు బరిలో నిలిచి గ్రామాలలో ఇప్పటినుంచే సిపిఐ గెలుపు దిశగా ప్రయత్నం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ, టీడీపీ, బిఆర్ఎస్, పార్టీలు పొత్తులతో ఉన్నప్పటికీ సిపిఐ ఒంటరిగా పోటీ చేస్తున్నారు కొత్తూరు గ్రామపంచాయతీలో సిపిఐ ప్రజల పట్ల ఎన్నో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేశామని నిరంతరం గ్రామ ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై పోరాడి అధికారపక్షం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల పట్ల చిన్నచూపు చూపి ప్రజలను ఇబ్బందులు గురిచేసిందని సిపిఎం నాయకులు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ప్రజలు సిపిఐ పార్టీని ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సీపీఐ కు ఒక చరిత్ర ఉంది. గెలిచినా, ఓడినా. ప్రజాక్షేత్రంలో పోటీ చేయాలని సీపీఐ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలిపారు. కొత్తూరు గ్రామ పంచాయతీ నుండి బరిలో నిలిచిన సిపిఐ అభ్యర్థి హక్కుల రాములు (ఉంగరం) గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పంచాయతీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు షేక్ నాగులు మీరా, మాజీ ఉప సర్పంచ్ గార్లపాటి వీరబద్రం, సిపిఐ నాయకులు యాస రోశయ్య, రమణయ్య, ప్రభాకర్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## హోరెత్తించిన ప్రచారం

- గెలుపు దిశగా సిపిఐ బలపరిచిన అభ్యర్థులు
- పాండురంగాపురం తండాలో మిత్రపక్షాల అభ్యర్థి ముందంజ





**ప్రజాపక్షం/పాల్వంచ :** ఈ నెల 14వ, తేదీన జరిగే స్థానిక సంస్థల రెండవ దశ ఎన్నికల ప్రచారానికి చివరి రోజు శుక్రవారం సర్పంచ్, వార్డు సబ్యులు తమ మందీ మార్భలంతో ప్రచారాన్ని హోరెత్తించారు. ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహిస్తూ తమ గుర్తులు చూపెడుతూ గ్రామంలో నెలకొన్న అనేక సమస్యలను నెరవేరుస్తామంటూ ఓటర్లను ఓట్లను అభ్యర్థించారు. మండల పరిధి లక్ష్మిదేవిపల్లి (ఎస్ ), తోగ్గూడెం, రంగాపురం, పాండురంగాపురం తండా, నాగారం, నాగారం కాలని, బంద్రుగొండ, చంద్రాలగూడెం, రేగులగూడెం, లక్ష్మిదేవిపల్లి (యు ), ఉల్వనూర్ తదితర 29 పంచాయితీలలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు ప్రచారంలో ముందున్నారు. ఆయా గ్రామాలలో కొన్ని చోట్ల త్రిముఖ, మరికొన్ని చోట్ల ద్విముఖ పోటీ నెలకొంది. దీనితో ఎన్నికల పోటీ రసవత్తరంగా మారింది. ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులవుతున్న ప్రజలు ఆయా అభ్యర్థులను గెలిపించటానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. సంగం, బిక్కుతండా, తవిశలగూడెం, ఇల్లందులపాడు తండా గ్రామాలలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు ఏకగ్రీవమయ్యారు. పాండురంగాపురం తండా గ్రామంలో మిత్రపక్షాలు బలపరిచిన బానోత్ సంగీత గెలుపు ఇప్పటికే ఖాయమైనది పలువురు చెప్పటం గమనార్హం. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత గ్రామాలలో నెలకొన్న పోడు భూముల సమస్యలపై కేవలం కమ్యూనిస్టు పార్టీ మాత్రమే పోరాటం చేస్తుందని, నాయకులే జైలు జీవితం అనుభవించి వచ్చారని, కావునా ఒక్కసారి ఆ పార్టీ సపోర్ట్ చేసిన అభ్యర్థులకు ఓట్లేసి కమ్యూనిస్టు ఉద్యమానికి బలాన్నివ్వాలని ఆ ప్రాంత వాసులు ఓ నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది.

# పేటలో కాక పుట్టిస్తున్న కాల్నేని

-సానుభూతి కలిసొస్తుందంటున్న ఓటర్లు
-నాలుగు వార్డులో విజయం సాధిస్తే చక్రం తిప్పేది కాల్నేనే





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సదాశివునిపేటలో కాల్నేనీ ప్రచారం కాక పుట్టిస్తుంది. ఈనెల 17న జరగనున్న పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి కాల్నేని రాజేష్ 4వ వార్డులో స్వయంగా అతనే పోటీ చేస్తుండగా, 8వ వార్డులో అతని భార్య నాగమణిని పోటీలోకి దించటమే కాకుండా మొత్తం 7 వార్డులకు పోటీని పెట్టి తన సత్తా చాటాడు. అతని ప్యానెల్ తరపున సర్పంచ్ అభ్యర్థిగా బంకా సునీత, 5వ వార్డు నుండి అభ్యర్థిగా బంకా వెంకటేశ్వరరావు, 6వ వార్డ్ అభ్యర్థిగా పర్సా సుజాత, 7వ వార్డు అభ్యర్థిగా చిల్లగుళ్ళ కాశీరావు, 9వ వార్డు నుంచి వినుకొండ శ్రీనివాసరావు, 10వ వార్డ్ అభ్యర్థిగా పర్సా సత్యనారాయణను పోటీలో నిలిపారు. ఈ ఏడు స్థానాలలో కనీసం నాలుగు స్థానాల్లో రాజేష్ అభ్యర్థులు విజయం సాధించిన వైస్ ప్రెసిడెంట్ ఎన్నిక విషయంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు కాంగ్రెస్ రెబల్ క్యాండేట్ రాజేష్ ప్యానెల్ పై ఆధారపడే పరిస్థితి రావచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే గ్రామంలోని 7వార్డులో రాజేష్ అభ్యర్థులు ప్రచారంలో వేగం పెంచుతూ, ప్రతి ఒక్కరినీ కలుసుకుంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. స్వయంగా నలుగురికి సాయం చేసే గుణం ఉన్న రాజేష్ కి గ్రామంలో మంచి సానుభూతి కల్పిస్తుంది. నమ్మిన వారి కోసం ఎంత కష్టమైనా భరించే రాజేష్ గెలిస్తే తమకు మంచి జరుగుతుందని ఆయా వార్డులోని ప్రజలు చెప్పుకోవడం విశేషం. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీలో ఉన్న రాజేష్ ప్యానల్ పై ప్రజల్లో పూర్తి నమ్మకం ఉందని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఈనెల 17 లో జరగనున్న ఎన్నికలలో బ్యాటు గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించినట్లయితే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఓటర్ల కాళ్ళ ముందుకు తెస్తానని, తనకు కులం, మతం తెలియదని. స్వచ్ఛంగా స్నేహం చేయడమే వచ్చని, తనకు ఊర్లో వాళ్లంతా చుట్టాలేనని నా చుట్టాలే నన్ను గెలిపిస్తారంటున్నాడు రెబల్ అభ్యర్థి కాల్నేని రాజేష్.

## అంగన్వాడీ టీచర్ మృతి



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఎన్నికల విధులు నిర్వహిస్తూ సొమ్మసిల్లి పడిపోయి దవాఖానలో చికిత్స పొందుతూ అంగన్వాడీ టీచర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనలో వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండల పరిధిలోని బాజుమల్లాయిగూడెం అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌గా పని చేస్తున్న వనపట్ల విజయ కుమారి(51)కి మొదటి విడత పంచాయితీ ఎన్నికలలో భాగంగా కొణిజర్ల మండలం బ్యూటీ పడింది. దాంతో ఈనెల 10వ తేదీన ఎలక్షన్ విధుల కోసం కొణిజర్ల మండలం వెళ్లింది. ఎన్నికల విధులు పాల్గొన్న ఆమె స్పృహ తప్పి కింద పడిపోవడంతో సంబంధిత అధికారులు ఖమ్మం హాస్పిటల్‌కు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతురాలికి భర్త, కుమార్తె ఉన్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల విధులు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురై చనిపోయిన అంగన్వాడీ టీచర్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానికులు గ్రామంలో ఆందోళన చేపట్టారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న వినోద్



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండల పరిధిలో గల జగన్నాధపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుంజా వినోద్ ప్రచారం ప్రజల ఆదరణతో ముమ్మరంగా సాగుతుంది. నామినేషన్ వేసిన నాటి నుండి నిరంతరం గ్రామంలో ఇంటి ప్రచారాన్ని నిర్వహిస్తూ గ్రామంలో నేటికి నెరవేరని సమస్యలను తనను గెలిపిస్తే తప్పక నెరవేరుస్తానని హామీ ఇస్తూ, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం వేగం పెంచారు. దీనికి తోడు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య, ఎంఎల్ఏ జారె ఆదినారాయణ ప్రచారం చేయడం జగన్నాధపురం గ్రామం నుండి కోటమ్మ అమ్మవారి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడంతో గ్రామంలో వినోద్ ప్రచారానికి మరింత ఆదరణ లభించింది.

## నతానియేలు ప్రచారంలో తాటి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జగన్నాధపురం సర్పంచ్ అభ్యర్థి గడ్డం నతానియేలు ప్రచారంలో మాజీ ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలుజరిగిందని, ముఖ్యంగా మండలంలో పోడుసాగుదారులకు అందరికి పట్టాలు పంపిణీ చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. జనన్నాధపురం గ్రామం అభివృద్ధి చెందాలంటే గడ్డం నతానియేలును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నందమూరి సురేష్, కర్నాటి రమేష్, నందమూరి మురళి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి కేంద్రం నిధులతోనే..



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** కేంద్ర నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని ప్రతి పథకంలో కేంద్రం వాటా ఉన్న విషయం ప్రజలకు తెలియజేస్తే రానున్న ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలు బిజెపి విజయకేతనం ఎగరవేస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు తాంద్ర వినోదరావు అన్నారు. శుక్రవారం చంద్రుగొండ మండలంలోని మద్దుకూరు గ్రామంలో బిఆర్ఎస్ బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోడెం కృష్ణవేణి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రఘుపతిరావు, బిఆర్ఎస్ నాయకులు నల్లమోతు వెంకటనారాయణ, తుంగారం బిజెపి సర్పంచ్ అభ్యర్థి రాంబాబు, రావికంపాడు బిజెపి సర్పంచ్ అభ్యర్థి శాంత తిప్పనపల్లి, బిజెపి సర్పంచ్ అభ్యర్థి వందనం, కుమార్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి కొరివి పెట్టిన తనయ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** తల్లికి కొరివి పెట్టిన తనయ పలువురికి ఆదర్శంగా నిలిచింది. కని,పెంచిన రుణాన్ని తల కొరివితో తీర్చుకుని తల్లి ఆత్మకు శాంతిని ప్రసాదించింది. వివరాల్లోకెళ్ళితే మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన చీపి శేషమ్మ (80) అనారోగ్యంతో మృతిచెందింది. శేషమ్మకు కుమారులు లేకపోవడంతో అంత్యక్రియలు జరిపేందుకు పెద్దలు ఆలోచిస్తుండగా, శేషమ్మ కూతురు పుల్లమ్మ తాను తలకొరివి పెడతానంటూ ముందుకు వచ్చి, శుక్రవారం దహన సంస్కార కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి, తల్లి రుణం తీర్చుకుంది. తల్లిపైన పుల్లమ్మకి ఉన్న ప్రేమను స్వయంగా చూసిన వారంతా శభాష్ అని మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ తలకొరివి పెట్టిన పుల్లమ్మ గ్రామానికి ఒక కొత్త సాంప్రదాయాన్ని నేర్పిందని, పుత్రులు లేని వారు దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు.

# ప్రజలు మెచ్చేలా సర్పంచ్‌లు పని చేయాలి

**-అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలి**
**-హామీల అమలు బాధ్యత నాదే**
**- నూతన సర్పంచ్‌ల అభినందన సభలో మంత్రి తుమ్మల**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామాల్లో వివాదాలు లేకుండా ప్రజలంతా మెచ్చేలా సర్పంచ్‌లు పాలన సాగించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రఘునాథపాలెం మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు అభినందన కార్యక్రమాన్ని శుక్రవారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. ఇంచార్జీలుగా బాధ్యతలు నిర్వహించిన వారికి అభినందనలు తెలిపి శాలువలతో సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమే పంచాయతీ ఎన్నికల ఫలితాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించారన్నారు. హామీలను అమలు చేసే బాధ్యత తనదని గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. రాజకీయాల్లో ఓపిక, సహనం ఉండాలని సర్పంచ్‌లకు సూచించారు. ఓటు వేయమని అడగకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనను చూసి ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారన్నారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పార్టీలకు అతీతంగా సర్పంచ్‌లు బాధ్యతలు నిర్వహించాలన్నారు. ప్రజలు మెచ్చేలా పని చేసి మెరుగైన పాలనను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆత్మ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను పలువురు అభినందించారు.



# కిష్టారంలో వార్ వన్ సైడ్

**విజయం దిశగా దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి నరుకుళ్ళ రాజేశ్వరి**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి నరుకుళ్ళ రాజేశ్వరికి ఓటర్లు నీరాజనాలు పలుకుతున్నారు. ఓటర్ల ఉత్సాహం చూస్తుంటే వార్ వన్ సైడే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దయానంద్ విజయ్ కుమార్ ల సన్నిహితులు నరుకుళ్ళ అప్పారావుకు మొదటి నుండి గ్రామంలో మంచి పేరుండటం. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామంలోని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించటం, పెన్షన్లు, కళ్యాణలక్ష్మి , షాదీ ముభారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి లాంటి చెక్కులను త్వరగా చేపించటంతో ఆయన కిష్టారం ప్రజలకు బాగా దగ్గరయ్యారు. బోళాశంకరుడిగా అప్పారావుకి ఉన్న పేరు ఆయన సతీమణి నరుకుళ్ళ రాజేశ్వరి గెలుపుకు దోహదం చేస్తుందని. అంతేకాకుండా మాస్ లో ప్రత్యేక క్రేజ్ సంపాదించిన చరిష్మా ఉన్న నాయకులు ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ ఆశీస్సులు, కాంగ్రెస్ పార్టీ మద్దతు వారి గెలుపును నల్లేరుపై నడకను చేశాయంటున్నారు విశ్లేషకులు. ఈ నెల 17న జరగనున్న ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీ అందించాలని నరుకుళ్ళ రాజేశ్వరి ఓటర్లను ఓట్లు అభ్యర్ధిస్తున్నారు.

# కత్తెర గుర్తుకు ఓటేస్తే కష్టాలు తీరుస్తా

**సర్పంచ్ అభ్యర్థి దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు)**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈనెల 17న జరగనున్న ఎన్నికలలో కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలని, కత్తెర గుర్తుపై ఓటేస్తే కష్టాలు తీరుతాయి అంటున్నాడు బేతుపల్లి సర్పంచ్ అభ్యర్థి దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు). మీ బలం, మీ ఆశీర్వాదంతో బేతుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని మీరంతా దీవించాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు అమ్ములు. గ్రామంలో ఉన్న సమస్యలు తీరాలంటే సమస్యలు తెలిసిన నాయకులను ఎంచుకోవాలని, అప్పుడే ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, ప్రజా సమస్య పట్టని వారికి పట్టం కడితే పనులు జరగవంటున్నాడు దొడ్డా రాజేంద్రప్రసాద్. అనునిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ఎందరికో సేవ చేశానని, ఒక్క అవకాశం ఇస్తే మీ అందరికీ మరింత సేవ చేస్తానని ఈనెల 17న జరిగే ఎన్నికలలో కత్తెర గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓట్లర్లకు విజ్ఞప్తి చేస్తున్నాడు అమ్ములు. ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్న అమ్ములుకు రోజు, రోజుకు ప్రజాదారణ పెరుగుతుందని, సౌమ్యుడిగా, మంచి మనిషిగా, అందరిలో ఒకడిగా ఉండే అమ్ములును గెలిపించుకుంటామని బిఆర్ఎస్, బిజేపి నాయకులతో పాటు అమ్ములు సానుభూతిపరులు చెప్తున్నారు.

# భూ వివాదాల పట్ల పోలీస్ అధికారులు అవగాహన కలిగి ఉండాలి

**-సమస్యల పరిష్కారంలో వేగం, ఖచ్చితత్వం పాటించాలి**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భూ వివాదాలు, భూ చట్టాల పట్ల పోలీస్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఐపిఎస్ ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతి భద్రతల నిర్వహణపై ఖమ్మంజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన క్యాంపు కార్యాలయం నుంచి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రభుత్వ ప్రజా సేవలు, భూ సమస్యల పరిష్కార విధానాలు, కోర్టు వ్యవహారాలు, పోలీస్ శాఖతో సమన్వయం, భూ భారతి, రెవెన్యూ చట్టాల అమలు వంటి కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు. అవగాహన కార్యక్రమ అనంతరం ప్రశ్నలు, సమాధానాల సెషన్ నిర్వహించగా శిక్షణ పొందుతున్న ఐపిఎస్ అధికారులు పలు ప్రశ్నలు అడుగగా కలెక్టర్ వాటికి సమాధానం ఇస్తూ సమస్యలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాడర్‌లో పని చేయడానికి ఎంపికైన ఐపిఎస్ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస పరిజ్ఞానం, అవగాహన పోలీస్ అధికారులకు ఉండటం వల్ల శాంతిభద్రతల నిర్వహణలో చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం నేరాలు భూ వివాదాలకు సంబంధించి జరుగుతాయని అర్బన్ ప్రాంతాల్లో కూడా భూ వివాదాలతో నేరాలు పెరగటం పరిపాటి అవుతుందన్నారు. భూ వివరాలకు సంబంధించి కనీస అవగాహన పోలీస్ అధికారులకు ఉంటే మరింత మెరుగ్గా శాంతిభద్రతలను పరిరక్షించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చారిత్రకంగా తెలంగాణ ప్రాంతంలో అనేక పోరాటాలు భూమికి సంబంధించి జరిగాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూముల ధరలు చాలా పెరిగాయని దీని వల్ల చాలా వివాదాలు ఏర్పడుతున్నాయన్నారు. భూ వివాదాలకు సంబంధించిన కేసులను పోలీసులు ఎవరితో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుంది, ప్రస్తుతం అమలవుతున్న భూ భారతి చట్టం వంటి అంశాలను పోలీస్ అధికారులు తెలుసుకోవాలన్నారు. ప్రతి జిల్లాకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రత్యేకంగా ఉంటారని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ ఉంటుందని ప్రతి స్థాయిలో పోలీస్ అధికారులు రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే మెరుగైన ఫలితాలు లభిస్తాయన్నారు. ఈ వీడియో సమావేశంలో పలు రాష్ట్రాల క్యాడర్ ట్రైనీ పోలీస్ అభ్యర్థులు సోహల్, మనీషా మెహరా, రాహుల్, అయోషా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుపై ఓటేస్తే పేదల పక్షాన నిలబడతా

**సర్పంచ్ అభ్యర్థి పొన్నగంటి జోగారావు**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈ నెల 17న జరగనున్న ఎన్నికలలో బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే పేదల పక్షాన నిలబడతానని హామీ ఇస్తున్నారు ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కృష్ణాపురం సర్పంచ్ అభ్యర్థి పొన్నగంటి జోగారావు. గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా కృషి చేస్తానని, వ్యవసాయ భూముల్లోకి వెళ్లేందుకు రహదారులు మరమ్మత్తులు చేపిస్తానని, త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే కాకుండా ప్రతి ఒక్కరికి నిత్యం అందుబాటులో ఉంటానని తెలియజేస్తున్నారు. రానున్న రోజుల్లో పంచాయితీని శరవేగంగా అభివృద్ధి చేసి రాష్ట్ర చిత్రపటంలో గుర్తింపు దక్కేలా చేస్తానని హామీ ఇస్తున్నారు. బ్యాట్ గుర్తుపై ఓటేసి అభివృద్ధికి స్వాగతం పలకాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు జోగారావు.

# గ్రామాల వారీగా సర్పంచ్‌ల మెజార్టీ

**-టై అయిన పుతానితండా, టాస్‌లో కాంగ్రెస్ కైవసం**
**-ఒక ఓటుతో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం**
**-అత్యధికంగా బూడిదంపాడులో 484 ఓట్ల మెజార్టీ**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీలకు రఘునాథపాలెం మండలంలో మొదటి విడతలో డిసెంబర్ 11న ఎన్నికలు జరిగాయి. మొత్తం 37 పంచాయతీలలో ఐదు ఏకగ్రీవం కాగా మిగిలిన 32 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 21, బిఆర్ఎస్ 11 స్థానాలను కైవసం చేసుకుంది. బూడిదంపాడు కాంగ్రెస్ అభ్యర్థి కె. విజయకుమారి అత్యధికంగా 484 ఓట్ల మెజార్టీతో గెలిచారు. పుతానితండా పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి మూడు చిన్నకు 284 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మీనాక్షికి 284 ఓట్లు రావడంతో టై అయింది. దీనితో అధికారులు టాస్ వేశారు. ఈ టాస్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మూడు చిన్న గెలుపొందారు. అదేవిధంగా బద్యాతండా పంచాయతీలో బిఆర్ఎస్ అభ్యర్థి నునావత్ పెంట్యా ఒక ఓటు ఆధిక్యంతో కైవసం చేసుకున్నారు. అదేవిధంగా జింకలతండాలో దరావత్ సుగుణ మూడు ఓట్లతో విజయం సాధించారు. బూడిదంపాడులో కూరపాటి విజయకుమారి 484 ఓట్లు, వి. వెంకటాయపాలెం కాపా ఆదినారాయణ 384 ఓట్లు, వేపకుంట్ల పోట్లపల్లి రమాదేవి 196, కోటపాడు కొంటెముక్కుల వెంకటేశ్వర్లు 38, మంచుకొండ బానోత్ శంకర్ 268 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. శివాయిగూడెం బానోత్ సునీత 68, రాంక్యాతండా గుగులోత్ మూర్తి 45, బాద్యతండా నునావత్ పెంట్యా ఒకటి, జికె బంజర మాలోత్ జ్యోతి 84, మూలగూడెం జర్పుల రవీందర్ 79, కెవి బంజర భూక్యా సరిత 28, లచ్చిరాంతండా మాలోత్ సుశీల 42 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎన్‌వి బంజర జర్పుల సౌందర్య 129, కొర్లబోడు తండా భూక్యా చిన్నయ్య 31, దొనబండ తేజావత్ నవీన్ 146, జింకలతండా దరావత్ సుగుణ మూడు ఓట్లు, పరికలబోడుతండా తేజవత్ శిరీష 190, బావోజీతండా దరావత్ మంగీ 40, రజబ్‌అలీ నగర్ బానోత్ ధరిమి 138, విఆర్ బంజర భూక్యా రమణ 140, హర్యాతండా బానోత్ స్వాతి 150 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పుతానితండాలో టై కావడంతో టాస్‌లో మూడు చిన్న విజయం సాధించారు. సూర్యతండా భూక్యా సక్రియ 64, పువ్వాడ నగర్ షేక్ సిద్దిఖ్ 53, చెరువుకొమ్ము తండా భూక్యా బాషా 242, ఈర్లపుడి కేలోత్ గీత 153, పాపటపల్లి ఊయ్యూరు ద్రాక్షవతి 171, చిమ్మపుడి కోటేరు నర్సిరెడ్డి 171, చింతగుర్తి తమ్మిని ప్రియాంక 60, కోయచలక బలుసుపాటి శేషయ్య 144, గణేశ్వరం భూక్యా నాగేశ్వరరావు 5, పంగిడి భూక్యా స్వాతి 73 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

# ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

**ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ బలపరచిన అభ్యర్థి**





**ప్రజాపక్షం/పెనుబల్లి:** ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని లింగగూడెం పంచాయతీ సిపిఐ బలపరచిన అభ్యర్థి వట్టం నాగమణి అన్నారు. సీపీఐ బలపరిచిన అభ్యర్థి వట్టం నాగమణి ప్రచారంలో దూసుకుపోతున్నారు. లింగగుడెం పంచాయతీ పరిధిలోని ఇంటింటికి తిరిగి ప్రచారంలో సర్పంచ్ గా గెలిపించి గ్రామ పంచాయతీ సేవ చేసే భాగ్యం కలించాలని ప్రజలను కోరారు. సిసి రోడ్లు, డ్రైనేజి లు , మంచినీటి సదుపాయం వంటి అభివృద్ధి పనులుచేస్తామని సమస్యలు పరిస్కరిస్తామని, గ్రామంలోని పారిశుద్ధ్యం నిర్మూలించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించి అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ ఎన్నికల్లో నిజాయితీకి, నిబద్దతకు, అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వట్టం నాగమణి కోరారు.ప్రచారం లో సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, కారం రాములు, మధు పాల్గొన్నారు.

# ఈ గెలుపు ఆదర్శం అభినందనీయం



ప్రజాపక్షం/ఖమ్మం : ఎన్నికలం ఖర్చు మరి స్థానిక ఎన్నికలంటే ప్రలోభాల పర్వం తారా స్థాయికి చేరుతుంది. వందల్లో ఓట్లు ఉంటే లక్షల్లో ఖర్చు పెడుతున్నారు. సామ దాన భేద దండోపాయాలు ప్రయోగించడం అలవాటుగా మారిపోయింది. అటువంటి చోట నామినేషన్ ఫీజు తప్ప మరో ఖర్చు లేకుండా సర్పంచ్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించడంతో పాటు తనతో పాటు పోటీ చేసిన 10 మంది వార్డు సభ్యులను సైతం గెలిపించుకున్న తీరు ఆయనది. ఏ పదవి అయినా ఆయన పోటీ చేస్తే చాలు గెలుపు ఆయనదే. ఓటమి చవి చూడని నేతగా ఆయన ఖ్యాతిగడించారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో చింతలచెర్వు కోటేశ్వరరావు అంటే తెలియని వారు ఉండరు. సిపిఎం నేతగా ఆయన అందరికి చిరపరిచితుడు. గ్రామ స్థాయి నాయకుని నుంచి జిల్లా కమిటీ సభ్యుల వరకు ఆయన ఎదిగాడు. ఇక ప్రజాప్రతినిధిగా ఒక ఎంపిని మినహా ఆయన మండలంలో చేయని పదవి లేదు. గ్రామ సర్పంచ్‌గా, సహకార సంఘం అధ్యక్షులుగా, ఎంపిటిసిగా, జెడ్పిటిసిగా పనిచేశారు. మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన కోటేశ్వరరావు వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేసి నీతి, నిబద్ధతతో ఎదిగారు. ఆత్మీయ పలకరింపే ఆయన పెట్టుబడి. అటువంటి వ్యక్తి ఈనెల 11న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పెద్దబీరవల్లి సర్పంచ్‌గా భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. 300 నుంచి 400 ఓట్లు ఉన్న గ్రామ పంచాయతీలో లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ఒక్కో ఓటును రెండు వేల నుంచి ఐదువేలు ఖర్చు పెట్టి చేస్తున్న ఈ రోజుల్లో నామినేషన్ ఫీజు, కరపత్రం ఖర్చు తప్ప రూపాయి ఖర్చు లేకుండా 461 ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. ఈ గెలుపు అందరికీ ఆదర్శం కావాలి. విచ్చలవిడి ఖర్చుతో ప్రలోభాలకు గురి చేస్తూ ఎన్నికలలో ఖర్చు పెట్టి రాజకీయాలను వ్యాపార క్షేత్రంగా మారుస్తున్న కొద్ది మందికి ఈ గెలుపు గుణపాఠం కావాలి.

# నేరడ మనస్సు గెలిచిన నేతాజీ

**-రాజకీయ వారసత్వాన్ని నిలిపిన జర్నలిస్ట్**



ప్రజాపక్షం/ ఖమ్మం : కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచి సిపిఐ అనుబంధ సంఘాల్లో పని చేశారు. జీవన ప్రయాణంలో కుటుంబ పోషణ కోసం జర్నలిస్టుగా మారిన అనతి కాలంలోనే తన ప్రతిభా పాటవాలతో ఉన్నత స్థాయికి ఎదిగాడు. ఎలక్ట్రానిక్ మీడియాలో వివిధ స్థాయిల్లో అత్యంత కీలకంగా వ్యవహరించాడు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలన్న భావన రావడంతో ఆయన ఒక్కసారిగా గ్రామం వైపు దృష్టి కేంద్రీకరించాడు. అలా దృష్టి నిలిపాడో లేదో ఇలా 426 ఓట్ల మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు. ఆయనే దూసరి నేతాజీ. తాత స్వామిగౌడ్, తండ్రి శ్రీరాములు ఇద్దరు కమ్యూనిస్టు పార్టీ నాయకులే. వారి వారసత్వాన్ని అందుకున్న నేతాజీ ఏఐఎస్‌ఎఫ్‌లోనూ, ఏఐవైఎఫ్‌లోనూ, జిల్లా స్థాయిలో వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత చింతకాని మండల విశాలాంధ్ర విలేకరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. 99 టివి ఏర్పాటుతో ఇప్పుడు రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ఉన్న సమర్థులలో ఒకరిగా నేతాజీ పేరొందారు. ప్రస్తుతం సుమన్ టివిలో కీలక బాధ్యతల్లో ఉన్నారు. ఈనెల 11న జరిగిన నేరడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిగా బరిలో నిలిచి అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. తాను ఎక్కడ పని చేసిన గ్రామస్తులకు ఏ సాయం కావాలన్న వెనుకాడే వాడు కాదు. ఆసుపత్రుల దగ్గర నుంచి ప్రభుత్వ కార్యాలయాల వరకు గ్రామస్తులకు సేవలు అందించి వారి మనస్సు గెలిచిన నేతాజీ సర్పంచ్‌గా గెలిచాడు. రాజకీయ వారసత్వాన్ని నిలబెట్టాడు. ఎక్కడ పనిచేసినా తాను కమ్యూనిస్టునని చెప్పుకునే నేతాజీ నేటి యువతరానికి ఆదర్శం. నేతాజీ సోదరుడు దూసరి గోపాలరావు సిపిఐ చింతకాని మండల కార్యదర్శిగా పనిచేస్తుండగా తండ్రి శ్రీరాములు గీత పనివార్ల సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మరో సోదరుడు కళ్యాణ్ జర్నలిస్టుగా ఉన్నారు. విశేషమేమిటంటే 30 ఏళ్లుగా నేతాజీ యూత్ పేరుతో నేరడ గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిరాటకంగా నిర్వహిస్తున్నారు.

# హోటల్‌పై పెట్రోల్‌తో దాడి.. నిప్పంటించిన దుండగులు



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : నగరంలోని ఇల్లెందు రోడ్డు పాపిరెడ్డి కన్వెన్షన్ హాల్ పక్కన ఉన్న సెటు హోటల్‌పై గుర్తుతెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి పెట్రోలు పోసి నిప్పంటి దాడికి యత్నించారు. అర్బన్ పోలీసులు, బాధితుడు కాటేపల్లి జనార్ధన్ కథనం ప్రకారం ఎస్‌ఎఫ్‌ఎస్ సమీపంలో నివాసం ఉండే కాటేపల్లి జనార్ధన్‌కు పాపిరెడి కన్వెన్షన్ పక్కన హోటల్ ఉంది. రోజువారిగా జనార్ధన్ శుక్రవారం తెల్లవారుజామున హోటల్‌కు వచ్చాడు. చేసే సరికి షెట్టర్ కాలి మసిబారి ఉండటంతో అగ్నిప్రమాదం జరిగినట్లు బావించి వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అర్బన్ పోలీసులు స్థానికులు, హోటల్ సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. ఆప్రాంతాన్ని పరిశీలించగా ఖాళీగా పడిఉన్న ఒక బాటిల్‌ను గుర్తించారు. అందులో కొద్దిపాటి పెట్రోలు ఉండటంతో దానిని దాడికి ఉపయోగించినట్లుగా అనుమానం వ్యక్త చేశారు. దుండగులు బాటిల్‌తో పెట్రోలు వెంట తెచ్చి హోటల్ షెటర్పై పోయడంతో పాటు కింద నుంచి గది లోపలికి పోసి నిప్పంటించి ఉంటారని బావించారు. ఈప్రమాదంలో సుమారు ఇరవై వేల రూపాయల విలువ చేసే ఖాళీ బస్తాలతో పాటు వాటర్‌బాటిల్స్ దహనం అయినట్లు బాధితుడు తెలిపారు. వాటర్ బాటిల్స్‌కు నిప్పంటుకుని కాలడంతో నీరు బయటకు రావడంతో గది మొత్తం మంటలు వ్యాపించకుండా అదుపులోకి వచ్చిఉంటాయని లేకుంటే అస్తినష్టం భారీగా ఉండేదని వాపోయ్యాడు. గిట్టని వారు ఈఘటుకానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి : ఎంపి



ప్రజాపక్షం/పాల్వంచ : ఈ నెల 14వ, తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి కోరారు. మండల పరిధి చంద్రాలగూడెం, రేగుల గూడెం, బంజెర, మల్లారం, లక్ష్మీదేవిపల్లి, ఉల్వనూరు, కారెగట్టు, రెడ్డిగూడెం, పాత సూరారం, కొత్తసూరారం, తోగ్గూడెం గ్రామాలలో శుక్రవారం విస్తంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కావునా గ్రామాలలో మరింత అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికలు మీ ఊరికి సంబంధించినవని కావునా ఏ అభ్యర్థికి ఓటేయాలలో విచక్షణతో ఆలోచించి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఇందిరమ్మ గృహాలలో అవకతవకలు జరిగితే నా దృష్టి తీసుకొని రావాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో చర్చించి సమస్యకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఊరిలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసిలు బరపటి వాసుదేవరావు, ఎర్రంశెట్టి ముత్తయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ జాలె జానకీరెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరి నాగా సీతారాములు, పెద్దమ్మతల్లిగుడి ధర్మకర్తల మండల చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, సభ్యులు చీకటి కార్తీక్ మరియు ఊకంటి గోపాలరావు, కొండం వెంకన్నగౌడ్, వై. వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్, వెంకటాచారి తదితర నాయకులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడిస్తే మీ గ్రామానికి మేము రావటం కుదరదు. మీ సమస్యల కోసం మీరే మా దగ్గరకు రావాల్సిన అవసరం వస్తుందని పరోక్షంగా హెచ్చరించటం గమనార్హం.

# 18 నుంచి నిరవధిక సమ్మె : ఏఐటియుసి



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు నూతన మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు అందక గత ఆరు నెలలుగా ఇబ్బందులు పడుతున్నామని ఈ నెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తహశీల్దార్ పులి సాంబశివుడుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పాటు నుంచి కార్మికులు వేతనాలు అందక అప్పుల పాలై అష్ట కష్టాలు పాలవుతూ ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారని కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం స్పందించి వారికి వేతనాలు అందించాలని ఆరు నెలల నుంచి పస్తులతో జీవితాలు జీవిస్తున్నారని తహశీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు దామాల దయాకర్ రావు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణ, కార్యదర్శి వజీర్‌మియా, నాయకులు జినుగు మణిరాజు, చింతపల్లి శ్రీను, ప్రకాష్ మోదుగు సీతమ్మ, యశోద మున్సిపాలిటీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ అనితకు సన్మానం



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంచర్ల అనిత 126 మెజార్టీతో విజయం సాధించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి బలపరిచిన సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంచర్ల అనిత సమీప కాంగ్రెస్ ప్రత్యర్థిపై మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సాయిబాబు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు నూతన సర్పంచ్ అనితకు శాలువాతో సత్కరించి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తారి నాగరాజు, గుమ్మా రోశయ్య, కొణిదల కోటేశ్వరరావు, వెంపటి నాగేశ్వరరావు, శ్రీరామనేని చక్రధరరావు, కందుల ఓంకార్, ఏ.రాధాకృష్ణ, కంచర్ల మధు తదితర నాయకయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం పట్ల హర్షం

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు**



ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం పట్ల టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తద్వారా వారి జీవన స్థాయి ప్రమాణాలను పెంచడంతో ముందుందని, దీనివలన ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచి కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను పెద్ద ఎత్తున గెలిపించారని, గెలిచిన సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు కట్ల రంగారావు అభినందనలు తెలియజేశారు.

# పొత్తు ధర్మాన్ని విస్మరించిన కాంగ్రెస్



ప్రజాపక్షం/ మణుగూరు : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని విస్మరించిందని సిపిఐ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని వారు సూచించారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఈనెల 11న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఐ ఒక అవగాహనతో పోటీ చేశాయని కాని సమితి సింగారం గ్రామ పంచాయతీలో ఒప్పందానికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందన్నారు. కూనవరం, సమితి సింగారం తదితర పంచాయతీల్లో సిపిఐ కాంగ్రెస్‌కు మద్దతునిచ్చిందని కాని సమితి సింగారంలో సిపిఐకి ఉప సర్పంచ్ ఇవ్వకుండా మాట తప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి మార్చుకోకపోతే భవిష్యత్తులో రాజకీయ అవగాహనకు ఇబ్బందులు ఎదురవుతాయని వారు హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ నాయకులు మోహన్‌రావు, జక్కుల రాజబాబు, సుధాకర్, కుటుంబరావు, మంగి వీరయ్య, రాయల భిక్షం, జి. వెంకటేశ్వర్లు, తోట రమేష్, సురేష్, వజ్జా వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సారపాక సర్పంచ్‌గా కిషోర్ నాయక్



ప్రజాపక్షం/బూర్గంపాడు: సారపాక గ్రామ పంచాయితీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం బలపర్చిన కూటమి అభ్యర్థి గుగులోత్ కిషోర్ నాయక్ సమీప ప్రత్యర్థి ధరావత్ చందునాయక్‌పై 2990 ఓట్లతో ఘన విజయం సాధించారు. పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో బరిలోకి దిగిన కిషోర్ నాయక్‌కు 4945ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి చందు నాయక్‌కు కేవలం 1955 ఓట్లు మాత్రమే వచ్చాయి. అత్యధిక వార్డులు కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్‌కు మద్దతుగా గత కొన్ని రోజులుగా కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం, ఐటిసి టివిఎన్‌టియూసి, ఐఎన్‌టియూసి, ఇండిపెండెంట్ నాయకులు కార్యకర్తలు గ్రామ విస్తృతంగా వాడవాడలా తిరిగి, గతంలో సర్పంచ్‌గా పని చేసిన వారి కుంభకోణాలు, బ్లాక్ మెయిల్ రాజకీయాలు వివరించారు. కిషోర్ నాయక్ విజయానికి బాటలు వేశారు. సారపాక సమగ్ర అభివృద్ధికి, మ్యానిఫెస్టో అమలుకు కట్టుబడి ఉన్నానని కిషోర్ నాయక్ తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కన్నేదారి రమేష్‌ను ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.